



# చలన చిత్రం

## సల్మాన్‌తో హరీష్ శంకర్ మూవీ ప్లాన్




ఫ్యామిలీ డ్రామాకు కమర్షియల్ హంగులను జోడించి బ్లాక్‌బస్టర్ విజయాలు సాధిస్తుంటాడు దర్శకుడు హరీష్ శంకర్. ఈయన నుండి సినిమా వస్తుందంటే మినిమం ఎంటర్‌టైనింగ్ గ్యారెంటీ అని ప్రేక్షకులను భావిస్తుంటారు. అయితే 'గద్దల కొండ గణెళిష్' తర్వాత ఇప్పటి వరకు ఆయన నుండి మరో సినిమా రాలేదు. మధ్యలో పవన్‌తో 'భవదీయుడు భగత్ సింగ్' సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ పవన్ కళ్యాణ్ పాలిటిక్స్‌తో బిజీగా ఉండటంతో కాస్త సమయం పట్టేలా ఉంది. దాంతో హరీష్ మరో హీరో కోసం వెతుకులాట ప్రారంభించాడు. అయితే హరీష్‌తో ఇప్పుడు స్టార్ హీరోలు సినిమా చేసేందుకు సిద్ధంగా లేరని తెలుస్తుంది. ప్రస్తుతం స్టార్ హీరోలందరూ రెండు మూడు సినిమాలు లైన్లో పెట్టారు. ఈ ప్రాజెక్ట్‌లు అయిపోయేలోపు దాదాపు రెండు, మూడేళ్ళయినా పడుతుంది. ఈ క్రమంలో హరీష్ శంకర్ ఓ బాలీవుడ్ హీరోతో సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట.హరీష్ శంకర్ తన తదుపరి సినిమాను బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌తో సినిమా చేయాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడట. దాని కోసం ముంబై కూడా వెళ్లాడట. త్వరలోనే సల్మాన్‌ను కలిసి కథ కూడా నెరేట్ చేయనున్నట్లు టాక్. అన్ని కుదరితే ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ సంస్థ నిర్మించనున్నట్లు సమాచారం . మరీ సల్మాన్.. హరీష్ కథను ఒకే చేస్తాడా? లేదా? అనేది చూడాలి. ఇక ప్రస్తుతం హరీష్ 'ఏటీఎమ్' అనే వెబ్‌సిరీస్‌కు నిర్మాతగా పనిచేస్తున్నాడు. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ వెబ్ సిరీస్‌కు దిల్‌రాజు కూతురు హర్షితా రెడ్డి సహా నిర్మాతగా వ్యవహరిస్తుంది.



## మరాఠా సినిమా చేయనున్న అక్షయ్


బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఫలితంతో సంబంధంలేకుండా వరుసగా సినిమాలను సెట్స్‌పైకి తీసుకెళ్తుంటాడు. అంతేకాకుండా ఏ హీరోకు సాధ్యం కాని విధంగా ఏడాదికి నాలుగైదు సినిమాలను రిలీజ్ చేస్తుంటాడు. ఈ ఏడాది ఇప్పటికే ఈయన నటించిన 5 సినిమాలు రిలీజయ్యాయి. అయితే ఈ ఐదు చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. మూడు సినిమాలకు పాజిటీవ్ టాక్ వచ్చినా, వేరే సినిమాలతో పోటీని తట్టుకోలేక బాక్సాఫీస్ దగ్గర ఫేయిల్యూర్‌గా మిగిలాయి. ఇక ప్రస్తుతం అక్షయ్ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. కాగా తాజాగా మరో సినిమాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 'వీర్ దౌడ్ లే సాత్' అనే మరాఠా మూవీలో అక్షయ్‌కుమార్ నటిస్తున్నాడు. కాగా ఈ చిత్రం అక్షయ్‌కు తొలి మరాఠా మూవీ కావడం విశేషం. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ ఛత్రపతి శివాజీ పాత్రలో నటించనున్నాడు. మహేష్ మంజ్రేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మరాఠా భాషలోనే కాకుండా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఖురేషీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వజీమ్ ఖురేషీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.




## కొరటాలకు తీవ్ర నిరాశ మిగిల్చిన ఆచార్య

ఈ ఏడాది టాలీవుడ్ బిగ్గెస్ట్ ఫ్లాప్‌లలో 'ఆచార్య' ఒకటి. చిరంజీవి, రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహించాడు. భారీ అంచనాల నడుమ ఏప్రిల్ 29న రిలీజైన ఈ చిత్రం మొదటి రోజు నుండి నెగెటీవ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ దగ్గర ఫేయిల్యూర్‌గా మిగిలింది. ఓపెనింగ్స్ పర్వాలేదనిపించిన రెండో రోజు నుండి కనీసం థియేటర్ రెంట్‌కు సరిపడ కలెక్షన్‌లు కూడా సాధించలేక పోయింది. అపజయమే ఎరుగని కొరటాలకు ఈ చిత్రం మొదటి ఫ్లాప్‌గా మిగిలింది. కొరటాల మార్క్ సినిమాలో ఎక్కడా కూడా కనిపించదు. ఈ సినిమా ఫలితంతో చిరు-చరణ్‌లు తీవ్రంగా నిరాశపడ్డారు. అయితే ఈ చిత్రం వెండితెరపైనే కాదు బుల్లితెర ప్రేక్షకులను కూడా ఆకట్టుకోలేకపోయింది. ఆచార్య సినిమా ఇటీవలే జెమిని టీవీలో ప్రదర్శితమైన విషయం తెలిసిందే. కాగా ఈ చిత్రం 6.3 టీఆర్‌పీ రేటింగ్‌ను నమోదు చేసింది. అయితే రీ ఎంట్రీ తర్వాత చిరు నటించిన సినిమల్లో ఇదే అత్యల్పం. అంతేకాకుండా ఇటీవలే వచ్చిన నాగార్జున 'బంగార్రాజు', బాలయ్య 'అఖండ', వెంకటేష్ 'ఎఫ్-3' వంటి సీనియర్ హీరోల సినిమా టీఆర్‌పీ రేటింగ్‌కు చిరంజీవి దగ్గరలో కూడా రాలేకపోయాడు. వెండితెరపైనే కాదు, బుల్లితెరపై కూడా ఈ చిత్రం విజయం సాధించలేకపోయింది. దేవాలయాల్లో జరుగుతున్న అక్రమాల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో రామ్‌చరణ్ సిద్ధ పాత్రలో నటించాడు. చరణ్‌కు జోడీగా పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. మ్యాట్నీ ఎంట్టంల్గ÷నమెంట్స్ బ్యానర్‌తో కలిసి కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చరణ్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించాడు.

## విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్న చరణ్ దంపతులు





ప్రస్తుతం 'ఆర్ఆర్ఆర్' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు నటుడు రామ్‌చరణ్. ఈ సినిమా ఇటీవల జపాన్‌లో కూడా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా జపాన్ వెళ్లిన చరణ్, ఉపాసన దంపతులు అక్కడ సందడి చేశారు. అనంతరం ఈ జంట అట్నుంచి అటు ఆఫ్రికా వెళ్లారు. అక్కడ పలు ప్రాంతాలను చుట్టేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సైతం ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకున్నారు. తాజాగా, ఆఫ్రికా ట్రిప్‌కు సంబంధించిన ఓ వీడియోను ఉపాసన తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జంట వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తూ కనిపించారు. చరణ్, ఉపాసన దంపతులు నేలపై సేద తీరుతూ.. అక్కడి నేచర్‌ను ఎంజాయ్ చేశారు. ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఇక ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్నారు. ఆర్‌సి 15 అనే వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీలో రామ్ చరణ్ కి జోడీగా బాలీవుడ్ బ్యూటీ కియారా అడ్వానీ నటిస్తోంది. కీలకపాత్రలో మరో హీరోయిన్ అంజలి కనిపించనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాని భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in